తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
13 జనవరి 2025
పేజీలు : 08




## విద్యాసాగర్ రావు నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శం.. !

### స్వీయ చరిత్ర ఉనిక పుస్తక ఆవిష్కరణలో మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :**
మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శం అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హొటల్ లో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు (సాగర్ జీ) ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విద్యాసాగర్ రావు కేంద్ర మంత్రిగా గవర్నర్ గా సేవలు అందించి తమ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పేరును దేశస్థాయిలో కీర్తింప చేశారన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఒడిసా గవర్నర్ కే. హరిబాబు, కేంద్ర మంత్రి బండి సంజయ్ , రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంపీ కే. లక్ష్మణ్ , మాజీ ఎంపీలు టీ. సుబ్బిరామిరెడ్డి, బి.వినోద్ కుమార్ ఇతర సీనియర్ నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## కరీంనగర్ టౌన్ లారి ఓనర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..

కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) బీ ఆదివారం రోజు కరీంనగర్ బొమ్మకల్ బై-పాస్ రోడ్ లోని లారి అసోసియేషన్ బిల్డింగ్ లో కరీంనగర్ టౌన్ లారి ఓనర్స్ అససియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. లారీ అసోసియేషన్ కరీంనగర్ టౌన్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అబ్దుల్ సలీం (సాజిద్), అధ్యక్షులుగా రేకొండ కిషన్ , ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు కోశాధికారుల ప్రమాణ స్వీకారం చేశారు. లారీ అసోసియేషన్ నూతన పాలకవర్గాన్ని సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం మీ ఆశీర్వాదంతో ఎన్నికైనది భవిష్యత్తులో మీ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డ్రైవింగ్ స్కూల్స్ లో మరింత శిక్షణ అందిస్తామని రవాణా శాఖలో రాష్ట్రంలో, దేశంలో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. ఢిల్లీ వెళ్లి ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ మినిస్టర్స్ సమావేశం జరిగింది. అక్కడ ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ సెంటర్స్ ను చూశాను. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ పొందాలన్నా పొల్యూషన్ సర్టిఫికెట్ పొందాలన్నా అంతా కంప్యూటరైజేషన్ కాబోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.రాష్ట్రంలో ప్రమాదాలను నివారించడానికి రోడ్డు రహదారి మాసోత్సవాలు జరుపుకుంటున్నామ నిదీని ద్వారా రోడ్డు నిబంధనలపై అవగాహన



కల్పిస్తున్నామని , మనం కాలుష్యానికి కారకం కావద్దని వాహనాల నుండి వచ్చే పొగ ద్వారా ఈ రోజు ఢిల్లీనీ చూస్తున్నామని మొత్తం కాలుష్యం అవుతున్న పరిస్థితి ఉందన్నారు. ఢిల్లీ నుండి బయటకు వెళ్లే పరిస్థితి వచ్చిందని హైదరాబాదులో, తెలంగాణ లో అలాంటి పరిస్థితి రాకూడదని ఈవీ పాలసీని తీసుకొచ్చామనిహైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ లో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించామని రాబోయే కాలంలో డిజిల్ ఖర్చులు తగ్గిస్తూ ఎలక్ట్రిక్ వాహనాలను పెంచుకోవాలని లారీలు కూడా ఎలక్ట్రిక్ వాహనాలు వస్తే దాని వైపు మొగ్గుచూపాలన్నారు. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వస్తువుల తరలించాలన్న, రైతులకు ఎరువులు దాన్యం కొనుగోలు చేసిన దానిని మిల్లులకు తరలించాలన్న, రవాణా కు మూలస్తంభం లారీలు అని లారీ అసోసియేషన్ కు సంబంధించిన అంశాలను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు. డ్రైవర్, క్లీనర్ ,లారీ యజమాని మంచిగా ఉండేలా వారి సమస్యలు పరిష్కారం చేయడానికి ముందడుగు వేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ నియోజక వర్గం ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, లారీ అసోసియేషన్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల లారీ అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 2 విజేతగా నిలిచిన రాయచూర్ జట్టు

### ముగిసిన పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 2 పోటీలు

కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పటేల్ క్రికెట్ లీగ్ సీజన్-2 పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో క్రీడాభిమానులు విశేషంగా పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్లో రాయచూర్ జట్టు గంగాధర జట్టును ఎదుర్కొని అద్భుతమైన ప్రదర్శనతో విజయం సాధించింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో పలువురు ముఖ్య అతిథులుగా హాజరై నమున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్ పటేల్, ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బండారి రాజ్ కుమార్ పటేల్, డిసిపి శ్రీనివాస్ పటేల్ , గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (యూఎస్ఏ )కరీంనగర్ ప్రతినిధి జక్కుల చంద్ర ప్రకాష్ పటేల్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం యువత ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, తదితరులు విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి క్రీడాపోటీల నిర్వహణ యువతలో ఐకమత్యం, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తుందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్నూరు కాపు వసతి గృహ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లొండ రవీందర్ పటేల్, మాజీ కార్పొరేటర్ ఏవి రమణ పటేల్, తూల బాలయ్య పటేల్, ప్రముఖ యాంకర్ , యూట్యూబర్ అంజి మామ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... యువత క్రీడలలో చురుకుగా పాల్గొనాలని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేయడంలో తమ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, కరీంనగర్ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామినేని మధుసూదన్ పటేల్, కోశాధికారి తోట రమణా పటేల్, ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ పటేల్, రఘు పటేల్,సహాయ కార్యదర్శిలు, రాచమల్ల సుగుణాకర్ పటేల్, పోకల మధు పటేల్, హరికృష్ణ పటేల్, చల్ల కృష్ణ పటేల్, జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంగల




రమేష్ పటేల్ చందు పటేల్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకట్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్ యూత్ ఫోర్స్ పూరెల్ల అఖిల్ పటేల్,సాయి చరణ్ పటేల్ తోట,పూరెల్ల నిఖిల్ పటేల్ గాజుల శ్రీనివాస్ పటేల్, దాసరి నరేష్ పటేల్, తో పాటు తెలంగాణతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో పటేల్ క్రికెట్ లీగ్ పోటీల కు బహుమతుల ప్రదానం

గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ యూఎస్ఏ అధ్యక్షులు పెద్ది వెంకట్ పటేల్ ,కోఆర్డినేటర్ తోట సత్యం పటేల్ , కరీంనగర్ ప్రతినిధి చంద్రప్రకాష్ పటేల్ ఆధ్వర్యంలో పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడాయి. క్రీడాకారుల ప్రోత్సాహానికి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకట్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడతాయని, క్రీడల ద్వారా స్నేహభావం , కలిసికట్టుగా ముందుకు సాగే ధోరణి ఏర్పడుతుందని చెప్పారు. గ్లోబల్ మునుర్కాపు అసోసియేషన్ యూఎస్ఏ కోఆర్డినేటర్ తోట సత్యం, కరీంనగర్ ప్రతినిధి చంద్రప్రకాష్ పటేల్ యువతకు క్రీడల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలని కోరారు.అనేక మంది క్రీడాకారులు, ప్రేక్షకులు ఈ వేడుకలో పాల్గొని దీన్ని విజయవంతం చేశారు. ఈ బహుమతుల కార్యక్రమం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 2కు మిల్లెట్స్ తో భోజనం అందించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కరీంనగర్ డీసీపీ శ్రీనివాస్....

మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం మరియు పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ నేతృత్వంలో పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ 2 పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కరీంనగర్ డీసీపీ శ్రీనివాస్ మూడు రోజుల పాటు పోటీల్లో పాల్గొన్న యువకులకు మిల్లెట్స్ తో తయారైన భోజనాన్ని అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.డీసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, మిల్లెట్స్ వల్ల ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని, యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ ప్రయత్నానికి యువకులు ప్రోత్సాహం ఇవ్వడం చాలా సంతోషకరమని, ఇలాంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం వారికి ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు.

పోటీల్లో పాల్గొన్న యువకులు మిల్లెట్స్ ఆహారాన్ని మెచ్చుకుంటూ, డీసీపీ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం క్రికెట్ పోటీలను మాత్రమే కాకుండా, ఆరోగ్యంపై దృష్టి సారించే ఒక మంచి కార్యక్రమం గా నిలిచింది.

# లైన్స్ క్లబ్ ల సేవలు అమోఘం - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి,జనవరి 12(జనంసాక్షి) : పెద్దపల్లి రీజియన్ లోని లైన్స్ క్లబ్ ల సేవలు అమోఘం అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్ రంగాపూర్ వద్ద గల ఆర్కే గార్డెన్లో ఆదివారం రీజియన్ చైర్పర్సన్ వేల్పురి సంపత్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం చిన్నారులచే సాంస్కృతిక నృత్యాలు నిర్వహించారు, అనంతరం 14 లయన్స్ క్లబ్లు చేసిన సేవలు గురించి వారి వారి అధ్యక్షులు ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి తెలియజేశారు,ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,రీజియన్ చైర్పర్సన్ వేల్పురి సంపత్ రావు మీడియాతో మాట్లాడుతూ.ఈ రీజియన్ లో 14 లైన్స్ క్లబ్లు ఉన్నాయని ఆ క్లబ్ లు ప్రజాసేవలో పాల్గొని ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా బీదలను గుర్తించి వారికి సేవలు అందించడం వారికి ఆర్థిక సహాయం మరియు ఇతర ఇతర సేవలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి,మంథని, కమాన్ పూర్ ,గోదావరిఖని, ధర్మారం, సుల్తానాబాద్ ,సెంటినరీ కాలనీ, తదితర



ప్రాంతాల్లో లైన్స్ క్లబ్ లో చురుకుగా కొనసాగుతూ ఉండడం హర్ష నియమని పేర్కొన్నారు. కాగా ఆయా క్లబ్ ల కార్యదర్శులు అధ్యక్షులు తమ వంతుగా సహాయ సహకారాలు చేస్తూ ముందుకు కొనసాగుతున్నారని అలాగే పార్థివ దేహాలను ఆస్పత్రులకు ఇవ్వడంలో లైన్స్ క్లబ్ వారు కీలకపాత్ర వహిస్తున్నారని. నేత్రదానాలకు ప్రోత్సహిస్తూ నేత్రాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. ఇది రీజియన్ సమావేశం రీజియన్ చైర్పర్సన్ వేల్పురి సంపత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో లైన్స్ మల్టిపుల్ చైర్ పర్సన్ హనుమాన్ల రాజిరెడ్డి, కీనోట్ స్పీకర్ జగన్ మోహన్ రెడ్డి డాక్టర్ వేల్పురి సుప్రియ సెక్రటరీ చంద్రగిరి వంశీ రాజ్ , రీజన్ మీ ద చైర్ పర్సన్ బండ బాబురావు, రీజియన్ మేట్ కో చైర్పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్, అల్లంకి శ్రీనివాస్, వంగల వెంకటరమణ, భక్తుల రమేష్ కోశాధికారులు గుజ్జుల కుమార్, కంకటి శ్రీనివాస్, మాస్టర్ సాఫ్ సెర్మని ఎం గంగాధర్, ఎస్ వెంకటేశ్వర్లు ట్రెజరర్ డాక్టర్ వినోద్ కుమార్ తాటికొండ ,కార్యదర్శి కానపర్తి అనిల్ చారి, తో పాటు కమాన్ పూర్ అధ్యక్ష కార్యదర్శులు లయన్ సాన రామకృష్ణారెడ్డి, లైన్ నల్లవెల్లి శంకర్, తో పాటు మల్లిమూరి శ్రీనివాస్ ,గంట వెంకట రమణారెడ్డి, డాక్టర్ శరణ్య, మేకల మారుతి, జబ్బార్ ఖాన్, మరియు 14 క్లబ్బుల అధ్యక్షులు, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి,జనవరి 12(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మరియు ముందస్తు సంకాంత్రి వేడుకలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మరియు స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని బోగి మంటలను వెలిగించి ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళా సోదరీమణులకు బహుమతులను ప్రదానం చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందస్తుగా బోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, సింగల్ విండో చైర్మన్లు, మహిళలు, పట్టణ యువతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ గుల్బం శ్రీధర్ కి గౌరవ డాక్టరేట్




పెద్దపల్లి,జనవరి 12(జనంసాక్షి) :
గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (అమెరికా ) ఈనెల 10న మద్రాసు రాజా అన్నమలై మండ్రం, చెన్నై.లో జరిగిన డాక్టర్ రేటు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో విద్యా వ్యవస్థలో చేస్తున్న సేవలకు గాను రామగుండం మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ గులభం శ్రీధర్ కి గౌరవ డాక్టరేట్ ని ప్రధానం చేయడం జరిగింది గత 25 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా, లెక్చరర్ గా మరియు ప్రిన్సిపాల్ గా విద్యావ్యవస్థలో తనదైన ముద్ర వేసిన శ్రీధర్ అనేకమంది విద్యార్థులని తీర్చిదిద్దారని ఆయన విద్యార్థులు అనేకమంది ఉన్నత స్థాయిలో పోలీసు, ఇంజనీరింగ్,వైద్య,ఉపాధ్యాయ రాజకీయ పలు రంగాలలో ఉద్యోగాలు ఉపాధిని సాధించినట్లు గుర్తించారు విద్యా పట్ల అంకిత భావం కలిగిన శ్రీధర్ డాక్టరేట్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు,పాఠశాల ఉపాధ్యాయ బృందము హర్షం వ్యక్తం చేశారు.

# ఆత్మీయ కలయికకు తరలిరండి

### - సీ ఎం సెక్యూరిటీ అధికారి, అడిషనల్ సూపరిడెంట్ చెరుకు వాసుదేవ రెడ్డి

సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి) :
ఆత్మీయ కలయికకు పూర్వ విద్యార్థులు తరలిరావాలని సీఎం సెక్యూరిటీ అధికారి, అడిషనల్ సూపరిడెంట్ చెరుకు వాసుదేవ రెడ్డి కోరారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1981 - 82 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన కమిటీతో పాటు పలు కమిటీల నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్తుల సమ్మేళనం ఈనెల 19వ తేదీన మండలంలోని బొంతకుంటపల్లిలోని విజయ ఏసీ గార్డెన్స్‌లో నిర్వహించడం జరుగుతుందని వివరించారు. 42 సంవత్సరాల తర్వాత కలుస్తున్న బ్యాచ్ కావడంతో కుటుంబసభ్యులందరు హాజరుకావాలని ఆహ్వాన పత్రం వాట్సప్ గ్రూపును తయారుచేసి ఆహ్వానించినట్లు వివరించారు. చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. 18 మంది సహచరులు అనేక కారణాలతో మృతి చెందారని వారికి శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజ మల్లు, బీ ఆర్ ఎస్ నాయకులు పారుపల్లి వైకుంఠపతిలకు శ్రద్ధాంజలి ఘటిస్తామని తెలిపారు. 1981 - 82 ఎస్సెస్సీ బ్యాచ్‌లో మొత్తం 144 మంది సభ్యులుండగా 88 మందికి సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. 19న జరిగే కార్యక్రమానికి 1981 - 82 బ్యాచ్ సభ్యుడైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆహ్వాన కమిటీకి చైర్మన్‌గా గాజుల రాజమల్లు, అధ్యక్షులుగా పారుపల్లి వెంకట ఉమాపతి, ఉపాధ్యక్షులుగా చెరుకు రాధాకృష్ణారెడ్డి, బిరుదు సంజీవ్ కుమార్, కొలిపాక సురేందర్, అమిరిశెట్టి మధుమతి, నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా సాదుల సుగుణాకర్, కోశాధికారిగా సిలువేరి తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అమీరిశెట్టి తిరుపతి, సహాయ కార్యదర్శులుగా చెరుకు రమేష్ రెడ్డి, కందుకూరి శ్రీదేవి, పూసాల మనోహర్, లెక్కల నరోత్తం రెడ్డి, నల్ల రవీందర్ లు నియామకమయ్యారు.




## వివేకానందుని సూక్తులు యువతకు ఆదర్శం

- వివేకానందుని బాటలో యువత పయనించాలి
- వివేకానంద పాఠశాల డైరెక్టర్ రవీందర్
- ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి

సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి) : స్వామి వివేకానందుని సూక్తులు యువతకు ఆదర్శప్రాయమని, వివేకానందుని బాటలో యువత పయనించాలని వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్, ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఆదివారం వివేకానందుని జయంతిని పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. వివేకానందుడు ప్రపంచ వ్యాప్తంగా తన వాక్చాతుర్యంతో యువతను మేల్కొల్పి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల ఉపాధ్యాయ ని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 19న 1981, 1982 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### - విజయ ఏసి గార్డెన్ బొంత కుంటపల్లిలో

సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి) :
ఈనెల 19న మండలంలోని బొంతకుంటపల్లి విజయ ఏసి గార్డెన్ లో 1981 ,1982 ఎస్ఎస్ స్సి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు గాజుల రాజమల్లు, పారుపల్లి వెంకట ఉమాపతి, అమిరి శెట్టి తిరుపతి, బిరుదు సంజీవ్ తదితరులు తెలిపారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలో జరిగిన ఆహ్వాన కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 19 81, 1982 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు విధిగా హాజరై పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పేర్కొన్నారు. ఒకవేళ సమయభావా పరిస్థితుల వల్ల సమాచారం అందకపోయినా ఇదే ఆహ్వానంగా భావించి హాజరుకావాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ



విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు




సైదాపూర్ మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల ఆవరణలో బీజేవైఎం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల విసి నివాళులర్పించారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.




భారత యువతలో చైతన్యాన్ని రగిల్చి, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసి దేశ ఔన్నత్యాన్ని చాటిన శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో 163 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి



వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి162 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసినారు.



మల్లాపూర్, మోగిలిపేట్ గ్రామంలో యంగ్ టైగర్ యూత్ ఆధ్వర్యంలోస్వామి వివేకానంద 162 జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్పై రామ్మోహన్ ఘన నివాళులు అర్పించారు.



ఇబ్రహీంపట్నం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి , మిఠాయిలో పంచుకున్నారు. ఎర్దండి గ్రామంలో దాసరి గంగ నర్సయ్య పలువురుని సన్మానించారు. వివేకానంద సూక్తులను గుర్తు తెచ్చుకున్నారు.

## రేగడి మద్దికుంటలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

సుల్తానాబాద్,జనవరి 12 (జనంసాక్షి) : స్వామి వివేకానంద జయంతోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వివేకానంద జయంతి వేడుకలను మద్దికుంట ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో



నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నోముల రాజిరెడ్డి, న్యాయవాది కిషన్ తో పాటు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువతకు వివేకానందుడు స్ఫూర్తి

సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి) యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పన్నాల



రాములు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని,నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు.



## ఘనంగా వివేకానంద, ఆలీశెట్టి ప్రభాకర్‌ల జయంతి

యైటీంక్లయిన్ కాలని జనవరి 12 (జనంసాక్షి) : పట్టణములో వివేకానంద, ఆలీశెట్టి ప్రభాకర్‌ల జయంతి వేడుకల ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా ఈవీఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో అల్లూరు గ్రామంలోని పిల్లలకు వివేకానంద జీవితం చరిత్ర పుస్తకాలు పంపిన చేసి వారీ చిత్ర పటానికి పూల వేసి ఘనంగా నివాళుల్పరించి మాట్లాడారు. వివేకానంద భారతీయ ఆణిముత్యం యువతకు ఆయన మాటలు తూటాలు కంటే వేగంగా ప్రయాణిస్తున్న అంతకు మించి వేగంతో మన ఆలోచనలు మార్చి వేశాడని తెలిపారు. నిన్నటి గురించి మదన పడకుండా రేపటి గురించి ఆలోచించగలిగే వ్యకికీ విజయసోపానాలు తెలిపారు. అలిశేటీ ప్రభాకర్ జగిత్యాల జిల్లా కేంద్రలో 1954 జనవరి 12 తేదిన పుట్టిన తేజం మన అలిశెటి కలంతో తూటాలు పేల్చేనోడు కవిత్వం ఏనాడు అమ్మకాలుచేయలేదన్నారు. కవిత్వం, గీసినా బొమ్మలు, రచనలు జనం కోసమే అనుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు బాదె రాజలింగం, మడిపేల్లి సాగర్, దాసరపు వెంకటస్వామి, యుండి.ముజమిలుదీన్, ముత్యాల బాలయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు
- సుల్తానాబాద్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి) : వివేకానందుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం స్వామి వివేకానందుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వామి వివేకానందుని విగ్రహానికి ఎమ్మెల్యే విజయరమణ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు. చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పన, వివిధ రంగాల్లో నైపుణ్యతా శిక్షణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యచరణతో ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ద న్నాయక్ దామోదర్ రావు,సాయిరి మహేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలక సతీష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్, నిర్వాహకులు సామల హరికృష్ణ, సామల రాజేంద్రప్రసాద్, పట్టణ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# చేపల వేటకు వెళితే పాముల పంట

## చేపల వలలో పడిన భారీ కొండచిలువ పాము..



తంగళ్ళపల్లి జనవరి 12(జనం సాక్షి). తంగళ్ళపల్లి మండలంలోని మిడ్ మానేరులోకి చేపల వేటకు వెల్లిన జాలర్ల వలకు భారీ కొండచిలువ పాము చిక్కింది. జాలరి రాజు వెల్లడించిన ప్రకారం ప్రతిరోజు జాలర్లు చేపలు పట్టేందుకు మిడ్ మానేరులోని గోపాలరావు పల్లె వద్దకు వెళ్తున్నామని అన్నారు.ప్రతిరోజు ఉదయం 5 గంటలకు చేపల కోసం వలలు వేయడం జరుగుతుందని మళ్లీ తిరిగి మరుసటి రోజు చేపల కోసం వెళ్లడం జరుగుతుంది. ఇదే క్రమంలో చేపల కోసం వేసిన వలలో భారీ కొండచిలువలు పడడంతో జాలర్లు భయాందోళనలకు గురి అవుతున్నారని తెలిపారు. గత వారం రోజుల నుండి చేపల కోసం వేసిన వలలో రోజుకు ఒకటి రెండు కొండచిలువ పాములు పడుతున్నాయని వాటిని తొలగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఆదివారం రోజున సుమారు 7 ఫీట్ల పొడవు,10 కేజీల పైన బరువు ఉందని తెలిపారు. చేపలు పడడం ఒక్కేత్తు అయితే ఈ కొండచిలువలను వలలో నుండి తొలగించడం మరొక్కేత్తు అవుతుంది. వీటిని తీసే క్రమంలో కొండచిలువ పాములు మా పై దాడి చేస్తున్నాయని ఒంటరిగా వెళ్లే జాలర్లు అప్రమత్తంగా ఉండి ఈ పాములను వలల నుండి తొలగించాలని జాలర్లకు సూచిస్తున్నారు. చేపల వలలో చిక్కుకుంటున్న కొన్ని పాములు మృతి చెందుతున్నాయని, మరికొన్నింటిని ప్రాణాలతో ఒడ్డుకు తీసుకువచ్చి విడిచిపెడుతున్నామని తెలిపారు. ప్రతిరోజు పాములతో సావాసాలు చేస్తూ చేపలు పట్టడం కత్తి మీద సాములా మా జీవనం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# కోల్ ఇండియా పోటీలలో సింగరేణి సత్తా చాటాలి





- ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య
- 32వ క్రీడల వార్షికోత్సవ బహుమతుల అందజేత

యైటీంక్లయిన్ కాలని జనవరి 12 (జనంసాక్షి) కోల్ ఇండియాలో పోటీల్లో సింగరేణి క్రీడాకారులు సత్తా చాటాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య సూచించారు. ఆర్జీ-2 ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో 32వ క్రీడా వార్షికోత్సవాన్ని సిఇఆర్ క్లబ్ నందు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై క్రీడాకారులకు బహుమతులను అందజేసి మాట్లాడారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందుతుందని దాని వలన చేసే పనిలో నైపుణ్యత అలవడుతుందని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొనే విధముగా మన కంపెని ప్రోత్సహిస్తునదన్నారు. కోల్ ఇండియా స్థాయి పోటీలలో కూడా సింగరేణి సంస్థ సత్తా చాటలన్నారు. ఈ సందర్భంగా ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన బి.శ్రీఖర్ జనరల్ మజ్దూర్ సిహెచ్.పి ఓసిపి3, ఇ.పవన్ కుమార్ జనరల్ మజ్దూర్, వకీల్‌పల్లిలను ఆయన ఘనంగా సన్మానించారు.

కోల్ ఇండియా ఒడిశా, ఏంసిఎల్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలో రాఘవరెడ్డి, జనరల్ మజ్దూర్ సిహెచ్.పి ఓసిపి-3 బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే క్రీడలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం డివైపిఎం అండ్ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ గేమ్స్ గౌరవ కార్యదర్శి నల్లివెల్లి వేణుగోపాల్ 2024-25 వార్షిక క్రీడల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి సుంకర మధుసూదన్, డీజీఎం (పర్సనల్ ), ఎస్.అనిల్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్రీడల సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, యూనియన్ నాయకులు కందూకురి రాజరత్నం, బీ. అన్నారావు, బీ. శ్యాంసన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆలయంకు 20 వేలు ఆర్థిక సహాయం

ఎడపల్లి, జనవరి 12 ( జనంసాక్షి ) :

ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి నరసింహా స్వామి మందిరంకు ఆదివారం బీజేపి జిల్లా నాయకులు కందగట్ల రాంచంధర్ (అన్నాసెట్) 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాయిని లక్ష్మణ్ గౌడ్, కట్కం సుధాకర్, కుర్నాపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు సురేష్ సింగ్, బాలరాజ్ గౌడ్, గంగాధర్, దేవేందర్ సింగ్, కుర్నాపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టణములో జ్ఞానమాల కార్యక్రమం

## -అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు



యైటీంక్లయిన్ కాలని జనవరి 12 (జనంసాక్షి) : మహనీయులు, సంగ సంస్కర్త, బలహీనవర్గాల ఆశాజ్యోతి, గురువు, మార్గ దర్శకులు, శ్రీ జ్యోతిరావు పూలేకి, మహనీయులు విద్యాపారంగతులు, భారత ముద్దుబిడ్డ, రాజ్యాంగ నిర్మాణ కర్త బాబా సాహెబ్ అంబేద్కర్‌కి, వారి మూర్తిబావించిన విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివారం గోదావరిఖని అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వాహిస్తున్న జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి ముఖ్య అతిధిగా హాజరై కాలనీలోని అంబేద్కర్‌కి పూలమాల అలంకరించి వారి సేవలను కొనియాడారు. బాల అంకూస్ నిర్వాహణలో జరిగిన ఈ కార్యక్రమములో ఆలయ ఫౌండేషన్ సీఈఓ రమేష్, అంబేద్కర్ యువజన సంఘం మైసా రాజేష్ , సతీష్ వెంకటస్వామి, మధన్మోహన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వేన్నమనేని శ్రీధర్ రావు

తంగళ్ళపల్లి జనవరి 12 (జనం సాక్షి).

భారతీయ జనతా పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షునిగా వేన్నమనేని శ్రీధర్ రావును రెండవసారి పార్టీ అధిష్టానం నియమించినందున పార్టీ నాయకులు ఆయనను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ బలోపేతంచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థాయి సర్పంచులను,ఎంపిటిసి లను, జడ్పిటిసిల గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. రెండవసారి మండల అధ్యక్షులుగా నియామకానికి కృషిచేసిన కేంద్ర హెూమ్ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ కు,జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు,కరీంనగర్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుభాష్ కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇటుకల రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సిరివెరి ప్రశాంత్, మహిళా మండల అధ్యక్షురాలు కోడం భవిత సోషల్ మీడియా కన్వీనర్ కన్నె అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల గండి తండా వరకు బిటి రోడ్డు నిర్మించాలని వినతి



రుద్రంగి జనవరి 12 (జనం సాక్షి )

రుద్రంగి మండల కేంద్రం నుండి కుక్కలా గండి తండా వరకు బిటి రోడ్డు నిర్మించాలని, మధ్య మధ్యలో ఉన్న ఒర్రెల పైన కల్వర్టులను కూడా నిర్మించాలని రుద్రంగి మండల రైతులు, గిరిజన రైతులు సుమారు 80 మంది ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.వర్షాకాలంలో ఆ రోడ్డులో వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని, నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డును నిర్మాణం చేయబడితే రైతులకు, గౌడు కులస్తులకు, చేపల వేటకు వెళ్లి గంగపుత్ర సంఘ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత రైతులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రుద్రంగి జనవరి 12( జనం సాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం స్థానిక చైతన్య భారతి హై స్కూల్లో చదివిన 2011- 12 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న చైతన్య భారతి హై స్కూల్లో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దాదాపు 12 సంవత్సరాల తర్వాత కామంతరం కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ ఆకుల గంగాధర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఉన్నతంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయుడు గుర్రం పాలేశం, ఉపాధ్యాయులు రాములు, శ్రీవాణి, ఉమా, వేణు రవి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి

## ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు

గాంధారి జనవరి (జనం సాక్షి)
ఎల్లారెడ్డి శాసనసభ్యుడు మదన్ మోహన్ ఆదేశాల మేరకు గాంధారి మండల కేంద్రంలో కో అర్డినేషన్ ఆద్వర్యంలో మన ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరాలని ప్రజల యొక్క బాగోగులు తెలుసుకోవడానికి కోసం గడిచిన సంవత్సరం కాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజా పాలన అభివృద్ధి విషయాల కోసం ప్రజల స్పందన ఏ విధంగా ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన చాలా బాగుందని ప్రజలు స్పందించారు. గాంధారి మండల కేంద్రంలో ఇందిరానగర్ కాలనీకి వాసులు సంబంధించి మంచినీటి సౌకర్యం కావాలని చెప్పడం జరిగింది. ఎమ్మెల్యే మదన్ మోహన్, దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ నాయకులు స్పందించారు. అభివృద్ధి కార్యక్రమాల ను వివరిస్తున్న గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ కో అర్డినేషన్ సభ్యుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గాంధారి మండల కమిటీ సభ్యులు ముకుందరావు, తాడ్వాయి సంతోష్, తూర్పు రాజు, కామెల్లి బాలరాజు, సింగసాని శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి లైని రమేశ్, గాంధారి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, గాంధారి మండల కోఆర్డినేషన్ నీల రవి, గాంధారి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంగని బాబా, బోమ్మని బాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , భాగ్య నాయక్, ఏండ్రాల గోపాల్, గాడ శంకర్, బషీర్, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టేక్రియాల్ గ్రామ నివాసికి అరుదైన గౌరవం

## 23 సార్లు రక్తదానం ప్రాణ దాతగా నిలిచిన యువకుడు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లా కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు టేక్రియాల్ గ్రామ నివాసి ఐన ఎడ్ల రాజు ఇప్పటివరకు 23 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ఆదివారం రక్తదాతల సమూహం ఏర్పాటు చేసి 17 సంవత్సరాలు పూర్తి చేసుకుని 18 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొని రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు. డిసెంబర్ 18 న ఆయన కూతురు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసారు. ఓ నెగటివ్ రక్తం చాలా అరుదుగా లభిస్తుంది. ఈ సందర్భంగా ఎడ్ల రాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి కుల మత బేధం లేకుండా సకాలంలో రక్తాన్ని అందించి ప్రాణదాతలు కావాలని ఈ సందర్భంగా కోరాడు.



# వీణవంక లో జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించిన

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

వీణవంక జనవరి 12 (జనంసాక్షి)
వీణవంక గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడం తోపాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు వీణవంక మండల కేంద్రంలో జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.వీణవంక మండలా కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల క్రీడ మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడలో పాల్గొన్న క్రీడాకారులతో పరిచయం చేసుకొని వారికి అభినందించి క్రీడలు ఆరోగ్యానికి పెంపొందించడం కీలక పాత్ర వహిస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మూసిపట్ల తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,తాళ్లపల్లి మహేష్, ఎండి యాసీన్,తోపాటు క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ మైదాన్ భవనాల కూల్చివేత పై స్టేటస్ కో..

- హై కోర్ట్ ను ఆశ్రయించిన భవన యజమానులు..
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర హైకోర్టు ..

గోదావరిఖని, జనం సాక్షి:
పోచమ్మ మైదాన్ లో ని భవనాలను కూల్చి వేయద్దంటూ శనివారం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేసింది.
సర్వే నెంబర్ 693 జనగాం శివార్ లోని 39గుంటల స్థలం లో నిర్మించిన 9 భవనాలను రోడ్ వెడల్పు పేరిట కూల్చరదని భవన యజమానులైన పోతు రాజు తో పాటు మరి తొమ్మిది మంది హై కోర్ట్ లో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ కేసు లో ప్రతి వాదులుగా రాష్ట్ర ప్రభుత్వ మునిసిపల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ,మున్సిపల్ డి ఎం ఏ,పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్,అసిస్టెంట్ సిటీ ప్లానర్ ,ఆర్ జి 1 జి ఎం ,ఎస్ హెచ్ ఓ,జి డి కె వన్ టౌన్ తోపాటు మరో 4 గురి పై ఈ పిటిషన్ దాఖలు చేసారు .దీంతో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ స్టేటస్ కో ఉత్తర్వులను జారీ చేశారు. ప్రతి వాదులు స్టేటస్ ఉత్తర్వులను ఉల్లంఘించినచో కోర్ట్ తీవ్రంగా పరిగణిస్తామని ఉత్తర్వులో పేర్కొన్నారు .



# ఘనంగా సన్మానం. డాక్టర్ సురేందర్

## విశ్వవిద్యాలయం ఇటీవల డాక్టర్ రేట్ ప్రధానం

గాంధారి జనవరి (జనం సాక్షి)
ప్రకృతి వైపరీత్యం పశు పక్షుల జీవన విధానంపై దీర్ఘకాలంగా పరిశోధన చేసిన కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంక తండాకు చెందిన డాక్టర్ సురేందర్ కి హైదరాబాద్ లోని ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ఇటీవల డాక్టరేట్ ప్రదానం చేసింది, మారుమూల గిరి ప్రాంతంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి ఎదిగిన సురేందర్ కు స్థానిక బంజారా నాయకులు, మైనారిటీ నాయకుడు ఆదివారం సేవాలాల్ ఆలయంలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక వనరులను ఉపాయోగించుకొని ఉన్నత స్థాయికి ఏదిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు, కార్యక్రమంలో ఘోర్ శిక్వాడి ఎల్లారెడ్డి ఇంచార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్, మైనారిటీ యూత్ అధ్యక్షుడు సల్మాన్ స్థానికులు బాలకృష్ణ, దశరథ్,సుభాష్,జైత్రం,దేవి, తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీ కొట్టిన కేకే



ముస్తాబాద్ జనవరి 12( జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం గన్నెవాని పల్లె గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన గన్నవాని పల్లె గ్రామ శాఖ అధ్యక్షుడు గాదం మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి అకాల మరణం బాధాకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిస్వార్ధంగా సేవ చేశారు అన్నారు.వారి తల్లి గారికి 50,000/- యాభై వేల రూపాయల నగదును అందించారు ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గాదం మల్లేష్ గారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ని సందర్శించి బ్యాటుతో సెంచరీ కొట్టి కేకే మహేందర్ రెడ్డి యువత ఆటలతో ఆరోగ్యంగా ఉంటారని యువతతో ముచ్చటించడం జరిగింది. గాదం మల్లేష్ గారి చిత్రపటానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి నివాళులతో పాటు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది .వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , పట్టణ కాగ్రెస్ అధ్యక్షులు గజ్జెల రాజు, బొప్ప నరసన్న మామిండ్ల ఆంజనేయులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ఐయకులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# చల్లూరు లో పిచ్చి కుక్కల దాడిలో వృద్ధునికి తీవ్ర గాయాలు



వీణవంక జనవరి 12 (జనం సాక్షి)
వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామంలో పిచ్చికుక్క దాడిలోఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల బంధువుల కథనం ప్రకారం ఇదే గ్రామానికి చెందిన యాసర్ల ఓదెలు (57)ల ఆదివారం పిచ్చి కుక్క కరవడంతో తీవ్ర గాయాలయ్యాయిన 108 వాహనం ద్వారా సమాచారం అందుకున్న ఈఎంటి ఐలవేణి కుమారస్వామి,పైలట్ ప్రశాంత్,ప్రథమ చికిత్స నిర్వహించి.మెరుగైన చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఆలయ పంతులు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బాల్ రెడ్డి



ముస్తాబాద్ జనవరి 12 (జనం సాక్షి) ఇటీవలే అనారోగ్యంతో మరణించిన ముస్తాబాద్ శివకేశవ వెంకటేశ్వర ఆలయ పంతులు విజయ సారథి గారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 50 కేజీల బియ్యం అందించిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల్ల బాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జలరాజు, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వెలుముల రామన్న, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ దేవయ్య,ముద్దం రాజిరెడ్డి, ఉచ్చిడి బల్రెడ్డి,నరేష్, భాను, ప్రశాంత్,అనిల్, రాజు, బాబు, కరుణాకర్, ఆంజనేయులు, దేవేందర్, కిషన్, నర్సయ్య, కొండయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికే ఆదర్శం

● 18 సంవత్సరాల నుండి రక్తదానంలో సేవలు అందించడం అభినందనీయం

● మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12 (జనంసాక్షి):**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ 18 వ సంవత్సర వార్షికోత్సవ వేడుక లను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందని 17 సంవత్సరాల నుండి 25 యూనిట్ల రక్తాన్ని,తలసేమియా చిన్నారుల కోసం 4500 ల యూనిట్ల రక్తాన్ని,కరోనా వ్యాధి సమయంలో 100 యూనిట్ల ప్లాస్మాను,250 కి పైగా రక్తదాన శిబిరాలను,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డికి రక్తదాతలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం కొరత లేని సమాజాన్ని తయారు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికి ఆదర్శమని, ఇంతమంది రక్తదాతలు ఉండడం కామారెడ్డికే గర్వకారణమన్నారు. అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు పాత్రికేయ మిత్రులకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద,సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ ఫైమ్స్ చైర్మన్ చిలువేరి మారుతి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయమని,రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని అన్నారు భవిష్యత్తులో రక్తదాన శిబిరాలను నిర్వహణకు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి, శ్లోక పాఠశాల కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్,కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ వేదప్రకాష్,గంప ప్రసాద్ జమీల్ హైమద్,ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ, సాయి,అంజల్ రెడ్డి,సుధాకర్,నరేందర్ గౌడ్, రోశయ్య లు పాల్గొన్నారు.

## వరుస చైన్ దొంగతనాలను చేదించిన ఆర్మూర్ పోలీసులు

● దొంగతనంలో ఇద్దరు వ్యక్తులు, మైనర్ అరెస్ట్ ● 7.5 తులాల బంగారం రికవరీ, బ్లాక్ స్కూటీ జప్తు ● ప్రజలు ఆందోళనలకు గురికావద్దన్న ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ● ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ లను నగదు పురస్కారంతో అభినందించిన ఏసిపి



ఆర్మూర్, జనవరి 12 ( జనంసాక్షి):
గత నెల రోజులుగా ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ వరుస బంగారు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను అరెస్టు చేసామని ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్మూర్ లోని పాత బస్టాండ్ సమీపంలో శనివారం ఉదయం బ్లాక్ స్కూటీపై దొంగలు తిరుగుతుండగా పోలీసులు వారిని గుర్తించి పట్టుకున్నారు. పోలీసుల విచారణలో భాగంగా వరుస దొంగతనాలను వారు ఒప్పుకున్నారు. జల్సాలకు అలవాటు పడి అప్పును తీర్చలేక గట్టు బాలరాజు, నూనె గంగాధర్,ఓ మైనర్ ను ప్రోత్సహించి విశాఖ నగర్ కాలనీ, రాజారాం నగర్, మామిడి పల్లిలో ఒంటరిగా ఉన్న మహిళ మెడలోంచి బంగారు గొలుసులను (పుస్తెలతాడు) చోరీ చేశారు. వీరి వద్ద నుండి సుమారు 7.5 తులాల బంగారం, చోరీకి పాల్పడిన రిజిస్ట్రేషన్ లేని బ్లాక్ స్కూటీనీ రికవరీ చేశారు. ప్రజలు ఆందోళనకు గురి కావద్దని, శాంతి భద్రత విషయంలో పోలీసులు ముందుంటారని ఏసిపి అన్నారు. నేరాలను అరికట్టడంలో అనుమానితులుగా ఉన్న వారిని గుర్తించి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరారు. ఇంచార్జీ సిపి సింధూ శర్మ ఆదేశాల మేరకు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో దర్యాప్తుదారులైన ఎస్సైలు గోవిందు, మహేష్, హెడ్ కానిస్టేబుల్ లైన తిరుపతి, రాములు, కానిస్టేబుల్ లైన అశోక్, శ్రీనివాస్, ఆనంద్, హరీష్, అఫ్జల్, వంశీ లను నగదు పురస్కారంతో ఏసిపి అభినందించారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు



నాగిరెడ్డిపేట్,జనవరి 12 జనం సాక్షి.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు 6 గ్యారంటీలో గురించి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశంసారం మండలంలోని వెంకంపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటికి తిరుగుతూ వివరిస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డు,రేషన్ కార్డులో మార్పులు చేర్పులు మరియు రైతు భరోసా నిధులు తదితర అంశాలపై వివరిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేస్తారన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,గ్రామ అధ్యక్షులు సురేందర్,సీనియర్ నాయకులు బండ బాబు,పీర్ రెడ్డి,గోపాల్,తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి సుధీర్ చోప్రా

బిచ్కుంద జనవరి (జనంసాక్షి):
స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని సుధీర్ చోప్రా అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలకేంద్రంలో గల వివేకానంద పాఠశాలలో ఆదివారం నాడు వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడని, తత్వవేత్త అని, యోగి స్వామి వివేకానంద అని, వివేకనంద సాహిత్యాన్ని అందరూ చదివి ఆయన మార్గంలో నడవాలని వక్తలు కోరారు. వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు యువ నాయకుడు సుదీర్ చోప్రాను మరియు ధర్మ పరిరక్షణకై కృషి చేస్తున్న హిందూ వాహిని సాయి ను శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు, యువకులకు వివేకానంద సాహిత్యాన్ని బహుమతులుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షుడు రచ్చ శివకాంత్, అతిథులు సుదీర్ చోప్రా, డాక్టర్ నరసింహులు, డా భీమ్ రావు, బోడ గణేష్ సాయి, ప్రశాంత్, యువకులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12 (జనంసాక్షి)**
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న వివేకానంద విగ్రహానికి ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేశారని, రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక వివేకానంద జయంతి రోజున జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నరేందర్, నాయకులు సంతోష్ రెడ్డి, వేణు, రాజు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితుల అబ్రిడేషన్ వెంటనే పూర్తి చేయాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 12 (జనంసాక్షి)**
రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నార్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మిగిలిన హిందీ, ఉర్దూ, తెలుగు భాషా పండితుల అబ్రిడేషన్ వెంటనే పూర్తి చేయించాలని, 1/2005 యాక్ట్ రద్దుపరిచి భాషా పండితులు నియామకమైన నుంచి ఎస్ ఎ భాషలుగా గుర్తించాలని, రాష్ట్ర శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నార్ల అరుణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గఫూర్ శిక్షక్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం



**నిజాంసాగర్ జనవరి 12 (జనంసాక్షి)**
మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ఆదివారం నాడు రాష్ట్ర నాయకులు పైడి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ని బూత్ లెవల్లో బలోపేతం చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాము సెట్, మండల అధ్యక్షుడు పోలీస్ రాజు, వ్యాపారవేత్త అనిల్ సెట్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్,సతీష్. వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్వీన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

సుల్తానాబాద్,జనవరి 12(జనంసాక్షి) : పట్టణంలోని వాసవి మాత ఆలయంలో వాసవి వనిత క్వీన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా వి 107 ఏ గవర్నర్ ఇల్లెందుల కిషోర్ కుమార్ పాల్గొన్నారు. అధ్యక్షురాలు పల్లా సౌమ్య, కార్యదర్శి పల్లా అలేఖ్య, కోశాధికారి నాగమల్ల సంధ్య,ఉపాధ్యక్షురాలు పల్లా వాణి,చకిలం వాణి, డైరెక్టర్ 1 అయితు మానస, డైరెక్టర్ 2 చకిలం వర్షిణి లు ప్రమాణ స్వీకారం చేశారు.అంతర్జాతీయ అధ్యక్షుల సూచన మేరకు సర్వీస్ ఈజ్ ఫస్ట్ లో భాగంగా వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం కు ముందే శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి కళ్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా మంచి కార్యక్రమం అని వారికి గవర్నర్ అభినందనలు తెలియజేశారు. క్లబ్ ఈ సంవత్సరం విస్తృత సేవలు చేస్తూ జిల్లాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ ,క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ యాంసాని రమాదేవి, బాదం వాణి, జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ అల్లంకి లింగమూర్తి, జిల్లా చైర్పర్సన్ జై శెట్టి సుమ ,జోన్ చైర్పర్సన్ కాసం సత్యనారాయణ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ పల్ల మురళీధర్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, వాసవి మాత ఆలయ చైర్మన్ చకిలం మారుతి ,జిల్లా యువజన సంఘం అధ్యక్షులు పల్లా అనిల్ ,పట్టణ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు నాగమల్ల ప్రశాంత్ , వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ ,కార్యదర్శి రామిడి రవీందర్ కోశాధికారి అనుగం వంశీ , పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్ల కిషన్, పల్లా సుధాకర్, పల్లా శరత్,పల్లా సంతోష్,తొడుపునూరి రాజేంద్రప్రసాద్ ,నార్ల శ్రీనివాస్ ,పుల్లూరి రమేష్ , జైశెట్టి రాంప్రసాద్ ,చకిలం పవన్, అయితు శిరిష్ , క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్

తంగళ్ళపల్లి జనవరి 12 (జనం సాక్షి).

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండల కేంద్రంలో టి పి ఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్ కుమార్ సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందస్తుగా యువతకు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలిపారు. యువత ఆటల ద్వారా ఐకమత్యాన్ని చాటుతూ మేము కూడా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడతామని ముందుకు వచ్చి గ్రామ పెద్దలందరి సహాయ, సహకారాలతో టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. తక్కువ సమయంలో స్పాన్సర్లతో ముందుకు వచ్చి టిపిఎల్ సీజన్ 4 తంగళ్ళపల్లి ప్రీమియర్ లీగ్ ద్వారా యువతలందరినీ ఏకం చేశారు.క్రీడాకారులు అందరిని అభినందిస్తూ విద్వేషాలకు వెళ్లకుండా క్రీడల ద్వారా ఐక్యమత్యం,స్ఫూర్తిని ప్రదర్శిస్తూ నైపుణ్యాన్ని వెలికి తీసి ముందుకు సాగాలని పేర్కొన్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలలో రాణించి మన గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలను ప్రోత్సహించే దిశగా యువతను ప్రపంచవ్యాప్తంగా వారికున్న నైపుణ్యాన్ని వెలికి తీసే దిశగా స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు, కాంగ్రెస్ జిల్లా సేవా దళ్ అధ్యక్షుడు మొర రాజు, జిల్లా ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, కురుమ సంఘం మండల అధ్యక్షులు కరుణాకర్, ప్రశాంత్, శ్రీనివాస్, ఆనందం శ్రీకాంత్ రెడ్డి, నవీన్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సహాల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకోవాలి

- మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం
- అత్యవసర సమయాల్లో డయల్ 100కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించండి
- పట్టణ సీఐ వీరప్రసాద్




వేములవాడ (జనంసాక్షి): వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని పట్టణ సి ఐ వీర ప్రసాద్ సూచించారు. ఈ మేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పండగ నేపథ్యంలో విద్యాసంస్థలకు వరుస సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ఇంట్లోని చిన్నారులపై, పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలు ఎక్కడికి వెళ్లరాదని, ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, బావులు, ఇతరత్రా జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్న తరుణంలో అటువైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అలాగే తల్లిదండ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వవద్దని, ఎవరైనా అలా చేస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యాజమానులపై సైతం చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగానే కదా అని ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పండగ ముగిసే వరకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. పండగ పూట వేరే గ్రామాలకు, పట్టణాలకు వెళ్ళే వారు దొంగతనాలను నివారించడంలో భాగంగా ఇంటికి పకడ్బందీగా తాళాలు వేసి వెళ్ళాలని, వీలైతే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకొని ప్రజలందరూ బాగుండాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యమంటూ వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు పట్టణ సీఐ వీరా ప్రసాద్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ(జనంసాక్షి):

వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు పూర్ణకుంభం,భాజ భజంత్రీలతో ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచన మండపంలో ప్రభుత్వ విప్ కు ఆశీర్వచనం గావించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడికి వచ్చి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పురాతన ఆలయం మన ప్రాంతంలో ఉండటం మనకు ఎంతో పుణ్యఫలం అన్నారు.ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోనీడి రాజు, మాజీ సర్పంచ్ సోయినేనీ కరుణాకర్, దేవస్థానం చైర్మన్ సంపెట గంగరాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోయినేని లహరి,దేవస్థానం వైస్ చైర్మన్ రాఘవరెడ్డి, వకళాభరణం శ్రీనివాస్, సోయినేని రాజు పటేల్, గోస్కుల రవి, వెలుమ బాల్ రెడ్డి, గ్రామ ప్రజలు ,భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# కాటిరేవుల(ఎడ్ల పండగ) మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ(జనంసాక్షి):

వేములవాడ పట్టణంలోని 3 వ వార్డు లక్ష్మీపురంలో శ్రీ రాజరాజేశ్వర రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాటిరేవుల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎడ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న కాటిరేవుల పండగను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. రైతులు ఎడ్లను పశుసంపదను తమ ఆస్తిగా భావిస్తారని తెలిపారు.వ్యవసాయానికి సహాయం చేసే ఎడ్లను దైవంగా భావించి నేడు వాటికి ప్రత్యేక పూజలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, చిలక రమేష్, నామాల లక్ష్మరాజ్యం, వడిజె మల్లయ్య, తాళ్లపల్లి నాగరాజు,రైతులు అంజయ్య, కన్కయ్య, తదితరులు ఉన్నారు.

# చైనా మాంజాలు వాడితే కఠిన చర్యలు ఎస్సై గణేష్

ముస్తాబాద్ జనవరి 12 (జనం సాక్షి)

సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు ఎగరవేసే గాలిపటాలు చైనా మాంజా వాడడం వల్ల ప్రాణాలే ప్రమాదం ప్రాణాలు పోయాయని ప్రభుత్వం నిషేధిత విక్రయదారులు చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై గణేష్ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలో గాలిపటాలు విక్రయించే దుకాణాలను అకస్మాత తనిఖీ నిర్వహించారు అవగాహన కల్పించారు , దుకాణదారుడు అమ్మినట్లయితే ఏడు సంవత్సరాల జైలుశిక్ష ఒక్క లక్ష రూపాయల వరకు జరిమానా కట్టవలసి ఉంటుందన్నారు, ఎవరైనా అమ్మినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఎస్సై గణేష్



## ఇష్టపడి చదివి గురువుల, కుటుంబ సభ్యుల ఆశాయాలను నిలబెట్టాలి..

**విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ లతీఫ్**







ఎల్లారెడ్డిపేట, జనవరి 12, (జనంసాక్షి) :
పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు సమీపిస్తున్నందున ఇష్టపడి చదివి గురువుల, కుటుంబ సభ్యుల ఆశయాలను నిలబెట్టాలని విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ లతీఫ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో శనివారం రాత్రి 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, మాజీ జడ్పిటిసిలు తోట ఆగయ్య, చీటి లక్ష్మణ్‌రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. పదవ తరగతిలో మంచి జిపిఏ సాధించి తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలన్నారు. విద్యార్థులకు పదవ తరగతి ఒక మైలురాయిలాంటిదని, ఇన్ని సంవత్సరాలుగా చదివిన చదువుకు పదవ తరగతి మొదటి మెట్టు అవుతుందన్నారు. పది నుండి ఐదు సంవత్సరాలు కష్టపడి ఇష్టపడి చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన డాన్సులు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్ కుమార్, డైరెక్టర్లు నయిమున్నిసా, అష్రాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాసరెడ్డి**



మల్లాపూర్, జనవరి 12 (జనంసాక్షి) ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా వివరించాలని మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మల్లాపూర్ గ్రామంలో పద్మశాలి సంఘం భవనం నిర్మాణం కోసం మజురైన ఎంపీ లాండ్స్ నిధులు 4లక్షల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసి రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లను గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలనీ అలాగే పద్మశాలి సంఘం భవనం నిర్మాణంనికి నిధులు మంజూరు చేసినదుకు గాను మల్లాపూర్ పద్మశాలి సంఘం సభ్యులు నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వద్దేపల్లి శ్రీనివాస్ మరియు బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి మల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కెరి రాజ్ కుమార్, శక్తి కేంద్రం ఇంచార్జి కనుక రాకేష్, మొరపు జలపతి బూత్ అధ్యక్షులు ఇల్లేందుల మనోజ్ కుమార్ ఎర్ర రాజు , మరియు పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపురం రవీందర్ గారు ఉపాధ్యక్షులు చిప్ప భరత్ పోతు సురేష్ ,చిప్ప రాజం చిప్ప, లక్ష్మణ్ చింతకింద రాజు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షల సిసి రోడ్లకు భూమి పూజ



ఎల్లారెడ్డిపేట, జనవరి 12, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో 50లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణాకు మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సాబేర బేగం, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. బొప్పాపూర్ గ్రామంలో 50లక్షల రూపాయల సిసి రోడ్డు మంజూరు చేశామని, 24లక్షలతో అంగన్‌వ్వాడి భవనం పనులు నడుస్తున్నాయని అన్నారు. శ్రీవెంకటేశ్వర స్వామి గుట్టకు 15లక్షల రూపాయల సిసి రోడ్డు వేయడం జరిగిందని, జక్కుల చెరువు కింద ఐదు లక్షల రూపాయలతో కల్వర్టు కట్టడం జరిగిందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పనులు ఆరంభం మాత్రమేనని అంతంకాదని అన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శరవేగంతోముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ నెల 26 నుండి రైతు భరోసా, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఇంటింటికి చేరవేయాల్సిన బాధ్యత మన కార్యకర్తలదేనని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులు ఓర్వలేకనే బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మీరు కూడా వారు ఇచ్చిన హామీలు దళితులకు మూడెకరాలు, బిసి బంధు, రుణమాఫీ, దళిత ముఖ్యమంత్రి ఎన్నో మాటలు చెప్పి ఎందుకు తప్పారని మనం ప్రశ్నించినప్పుడు వారు వెనుకడుగు వేస్తారని అన్నారు. ప్రభుత్వం రావడానికి కార్యకర్తలు ఎంతో కృషి చేశారో ప్రతిపక్షాల తప్పుడు మాటలను కూడా అంతే పట్టుదలతో ఖండించాలన్నారు. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ కేసులకు భయపడి కోర్టులను ఆశ్రయిస్తున్నాడని ముందస్తు బెయిల్ కోసం పరుగులు తీయడం జరుగుతుందన్నారు. తప్పు చేయకపోతే కోర్టులకు వెళ్లడం దేనికని అన్నారు. మాజీమంత్రి కేటీఆర్ స్వాతి ముత్యం లాగా బయటకు వస్తానని చెప్పి ఎందుకు పరిగెత్తుతున్నావని ఎందుకు భయపడుతున్నావని ప్రశ్నించారు. చెప్పే మాటలకు చేసే పనులకు గత ప్రభుత్వం పొంతన లేకుండా చేసిందన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాతిగా ఉంటుందని, ఈ నెల 26 నుండి రైతు భరోసా ప్రతి రైతు ఖాతాలో సాగు భూములకు వేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును పరిశీలించాలన్నారు. భూ కబ్జాలకు పాల్పడిని బిఆర్‌ఎస్ నాయకులు ఎంతటి వారైనా వదిలిపెట్లేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే సాహేబ్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మార్కెట్ కమిటి డైరెక్టర్‌మెండే శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి ఏలూరి రాజయ్య, నాయకులు బుచ్చాగౌడ్, బండారి బాల్‌రెడ్డి, షేక్ మహబూబ్‌లు పాల్గొన్నారు.



## దేశంలో బలమైన విప్లవ కార్మికోద్యమాన్ని నిర్మిద్దాం..

**- ఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ..**

గోదావరిఖని, జనం సాక్షి:
భారతదేశంలో బలమైన విప్లవ కార్మికో ద్యమాన్ని నిర్మించాలని ఆ వైపుగా విస్తరణ కై విప్లవ కార్మిక సంఘాల ఐక్యం కావాల్సిన అవసరం ఉందని కోరుతూ భావించి ఈ నెల 18 న కొత్తగూడెం లో కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐ ఎఫ్ టీ యు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.
అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లిఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, రాష్ట్ర నాయకులు ఈదునూరి రామకృష్ణ.లి మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం,ఆర్థికవాద%శీ% పోరాటాలకే పరిమితం చేసిందని అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే దేశం లోని ఐ ఎఫ్ టీ యు లు విలీనం అవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని వారన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో 18 న జరిగే భారీ ర్యాలీ సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సభ లో ముఖ్యవక్త లుగా ఐ ఎఫ్ టీ యు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు బి. ప్రదీప్,పి. ప్రసాద్, టి. శ్రీనివాస్ ఎం శ్రీనివాస్ ఆర్ జనార్ధన్ లు పాల్గొంటారని తెలిపారు.కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు ఈ నరేష్, ఎం దుర్గయ్య, ఈ రాజేందర్,గుండేటి మల్లేశం, కొండ్ర మొగిలి, సిహెచ్ శేఖర్,పీ మొండయ్య, ఎస్ ప్రసాద్, ఐ సాంబయ్య, అన్వేష్, రాజన్న.తదితరులు పాల్గొన్నారు.

## మొదడు వ్యాధితో ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి..



ఎల్లారెడ్డిపేట, జనవరి 12,(జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన పులిరాజు (41) అనే ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బ్రెయిన్ స్ట్రోక్‌తో శనివారం రాత్రి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో మృతిచెందాడు. రాజుకు బ్రెన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య లత, ఇద్దరు కుమారులు హర్షవర్ధన్, శశివర్ధన్‌లు ఉన్నారు. మృతుడు రాజు గ్రామంలో ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టేంట్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఎంపిటిసిగా కూడా పనిచేశారు. రాజు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. అకాల మరణం చెందిన రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## నలుగురు వ్యక్తులపై నక్క దాడి





ముస్తాబాద్ జనవరి 12 ( జనం సాక్షి) ముస్తాబాద్ మండలంలోని మద్దికుంట గ్రామంలో ఈ రోజు ఉదయం తెల్లవారుజామున నలుగురు వ్యక్తులపై నక్క దాడి చేసింది, అరణ్యంలో ఉండవలసిన క్రూర జంతువైన నక్క అనుకోకుండా ఆహారం వెతుక్కుంటూ గ్రామంలోకి ప్రవేశించింది, జనార్యంలోకి రావడంతో మద్దికుంట గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.
ఉదయాన్నే ఇంటి ముందు ఆకల్లీ ఊడుస్తూ పనులు చేస్తున్న సూత్రం రాధా అనే మహిళ పై నక్క దాడి చేయగా. మహిళా తీవ్రంగా గాయపడగా, వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నక్క దాడిలో మరో ముగ్గు రికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. వారిని కూడా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

# బోధన్ నియోజకవర్గంలో దూసుకుపోతున్న బిజెపి యువ కెరటం

## ఎంపీ ఆదేశాలతో పార్టీ పటిష్టత కోసం ప్రత్యేక ప్రణాళిక

## రెండోసారి మండల అధ్యక్షునిగా ఎన్నికైన కోల ఇంద్రకరణ్





ఎడపల్లి, జనవరి 12 ( జనంసాక్షి ) :
భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆదేశాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని పటిష్టత చేయడంలో ఎడపల్లి మండలం పోచారం గ్రామ మాజీ సర్పంచ్, బిజెపి ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం రెండోసారి ఎడపల్లి మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి విధేయుడుగా తనదైన ముద్ర వేసుకున్న కోల ఇంద్రకరణ్ బోధన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గల బిజెపి నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉంటూ పార్టీ కోసం విశేషంగా కృషి చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డిల ఆదేశాలను సైతం తూచా పాటిస్తూ ఎడపల్లి మండలంతో పాటు బోధన్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో బిజెపి జెండాను ఎగరవేసే విధంగా పక్క ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు. రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులతో మమేకమై పార్టీ అభివృద్ధి కోసం పూర్తి సమయాన్ని వెచ్చిస్తున్నారు.
ఎడపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో గల యువకులు, పెద్దలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు బిజెపి అభివృద్ధి కోసం పాటుపడుతూ పార్టీ ఏ చిన్న కార్యక్రమం చేపట్టిన ముందుంటూ దానిని విజయవంతం చేయడంలో కోల ఇంద్రకరణ్ పాత్ర కీలకమని చెప్పవచ్చు. యువ నాయకుడిగా ఇప్పటికే ముద్ర వేసుకున్న కోల ఇంద్ర కరణ్ కు భవిష్యత్తులో నియోజకవర్గ స్థాయిలో కీలక పదవి పార్టీ అధిష్టానం అప్పచెపితే దానిని సైతం నిర్వహించే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులతో సన్నిహితంగా ఉంటున్న ఏకైక నాయకుడు కోల ఇంద్ర కరణ్ అని పార్టీ నాయకులు, కార్యకర్తలే స్పష్టం చేస్తున్నారు. బోధన్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికలలో అనూహ్యంగా బిజెపి పుంజుకుంది. ఇందుకు కేవలం నియోజకవర్గం చెందిన పార్టీ పెద్దలతో పాటు యువ నాయకుల సమిష్టి కృషి ఉందని ఖచ్చితంగా చెప్పవచ్చు. అందులో ముఖ్యంగా కోల ఇంద్రకరణ్ పాత్ర మరీ కీలకమని పార్టీ శ్రేణులు బాహాటంగా చెబుతున్నారు. బిజెపికి చెందిన యువ నాయకుల సహకారంతో అధిష్టానం ఇచ్చిన ఏ పనిని కూడా నిర్లక్ష్యం చేయకుండా విజయవంతం చేసేందుకు తనదైన శైలిలో పావులు కదుపుతున్న కోల ఇంద్రకరణ్ బిజెపి పార్టీకి దొరికిన ఆణిముత్యంగా చెప్పవచ్చు. ఏది ఏమైనా నియోజకవర్గంలో యువ కెరటంలా కోల ఇంద్రకరణ్ ముందుకు సాగడంతో పాటు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడిగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారనేది మాత్రం నిజం. ఈ మేరకు కోల ఇంద్రకరణ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని జనంసాక్షి కోరుకుంటుంది.



# మహెూన్నత వ్యక్తి స్వామి వివేకనంద..

## - బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..

గోదావరిఖని, జనం సాక్షి:
వివేక నంద స్వామి జయంతి సంధర్బంగా రామగుండం బిజేపి పార్టీ ఆద్వర్యంలో మార్కండేయ కాలనీలోని పార్టీ కార్యాలయంలో వారి జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించారు..వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.
ఈ సంధర్బంగా బిజెపి పార్టీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ..సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచ దేశాలలోని పలు వేదికలపై ఎలుగెత్తి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకనందుడు అన్నారు..అంతటి మహెూన్నత వ్యక్తి జన్మదినాన్ని భారతీయులంతా ప్రతీ సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు.. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్పూర్తిమంత్రాలుగా ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపు తున్నాయి అన్నారు..అతని వాగ్దాటికి ముగ్దులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది అన్నారు. ఎంతో మంది స్వామి వివేకానందుడికి శిష్యుల య్యారన్నారు.. దెశం అభివృద్ది చెందాలంటే అది యువత వల్లే సాద్యం అవుతుందని,వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్దికి యువత కృషి చెయ్యాలని ఈ సందర్బంగా పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు క్యాతం వెంకట రమణ,మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ,గుండబోయిన భూమన్న, మిట్టపల్లి సతీష్ మరియు తడగొండ నర్సన్న,పాకాల నరసింహ రెడ్డి,పంగ రవి ,పెండ్యం సత్యనారాయణ,జక్కుల ప్రవీణ్,ఆకాశ్ గౌడ్, మాదరబోయిన రాకేష్,శ్రీనివాస్,పద్మ,అపర్ణ తదితరులు పాల్గోన్నారు.




# రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ముదిరాజులు సత్తా చాటాలి..

## గజ సింగవరం లో ముదిరాజుల చైతన్య సభ..

## ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు..

గంభీరావుపేట జనవరి 12 (జనం సాక్షి):
ఐక్యతతోనే ముదిరాజులకు రాజ్యాధికారం, సాధ్యమవుతుందని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు అన్నారు, తేదీ ఆదివారం రోజున గజ సింగవరం గ్రామంలో ముదిరాజ్ చైతన్య సభ జరిగింది. ఈ సమావేశానికి గజ సింగవరం ముదిరాజ్ సంఘ అధ్యక్షులు రాయలింగు వెంకటి, బోయిని నరసయ్య, జజ్జరి శంకర్ లు సంయుక్తంగా అధ్యక్ష వహించగా మండల శాఖ అధ్యక్షుడు శాస్త్ర బోయిన లక్ష్మణ్ సమన్వయ పరిచారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో ముదిరాజులు ఐక్యతగా ఉండి వార్డు మెంబర్ నుండి మొదలు జడ్పిటిసి వరకు సత్తా చాటాలన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన ముదిరాజు లను బీసీడీ నుంచి బీసీ ఏ మార్చుతామని ఇచ్చిన మాటను అమలు చేయాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు, ముదిరాజ్ సంఘం జిల్లా ఎన్నికలలో గంభీరావుపేట మండలం ఏకతాటిపై కచ్చి అనుకున్న వ్యక్తిని జిల్లా అధ్యక్షులు గా గెలిపించుకున్నారని అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా, శివంది దేవేందర్, ను జిల్లా కార్యదర్శి పెరిమెల్లి రమేష్ లను ఎన్నుకోవడం హర్షనీయమన్నారు ,ఇద్దరూ జిల్లా పదవులకు ఎన్నుకోవడం పట్ల వారికి పర్ష హన్మాండ్లు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు, గజ సింగవరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా ఉపాధ్యక్షుడు కార్యదర్శిలను శాలువాలు పూలదండ లతో ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు , నాయకులు రాయలింగు వెంకటయ్య,బోయిని నర్సయ్య,జజ్జరి శంకర్,క్యాషియర్ తోకల దేవదాసు ,ఉపాధ్యక్షులు ఆనందం ,నాయకులు అరిగె రమేష్ ,నారాయణ ,జజ్జరి రమేష్,శంకర్ ,మహేష్ ,కొమురయ్య ,దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి మేమున్నాం స్వచ్ఛంద సంస్థ సహాయం

వీర్నపల్లి, జనవరి 12 (జనంసాక్షి): వీర్నపల్లి మండల కేంద్రంలో పిట్ల మోహన్ ఇటివల అనారోగ్యంతో మృతి చెందాడు విరి కుటుంబానికి మేమున్నాం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు బోయిని నర్సయ్య అధ్వర్యంలో 4 వేలు విలువ చేసే నిత్య అవసర సరుకులు అందించారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం దేవ రాజు, గుగులోతు బాబు, గణపతి, లింబయ్య, మదన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి లో ఇట్యాల వెంకటయ్య సంస్మరణ సభలో పుస్తకాల ఆవిష్కరణ..

## - ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి..



గోదావరిఖని, జనం సాక్షి:
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం
కోరుట్ల తాసిల్దార్ ఇట్యాల వెంకట కిషన్ గారి తండ్రి ఇట్యాల వెంకటయ్య గారి సంస్మరణ సభలో ఇట్యాల వెంకట కిచెన్ గారు తండ్రి స్మారకార్థం రాసిన పుస్తకాలు “ గ్రామ చరిత్ర” మరియు”ధరణి”, “ నీ కొనసాగింపుగా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, లక్ష్మణ్, మధుసూదన్ రావు, దయా నర్సింగ్ తో పాటు కళాకారులు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కే.స్వామి మాట్లాడుతూ ఇట్యాల వెంకటయ్య కనగర్తి లో కమ్యూనిస్ట్ పార్టీ లో ఉంటూ పార్టీ నిర్మాణం కోసం కృషి చేశారని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన నాయకుడు అని ఆయన అన్నారు. వెంకటయ్య గారి కుమారుడు వెంకట కిషన్ కోరుట్ల తాహిసిల్దర్ గా ఉద్యోగం చేస్తూ,తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ఆయన స్మారకార్థం రెండు పుస్తకాలు రాసి ఈరోజు తన స్వగ్రామం కనగర్తి లో జరిగిన వారి తండ్రి సంస్మరణ సభలో ఆవిష్కరణ చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# గౌడ్స్ కాలనీలో ఘనంగా ముగ్గుల పోటీలు

బోధన్, జనవరి 12 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని గౌడ్స్ కాలనీలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఆదివారం ముగ్గుల పోటీలను గౌడ్స్ కాలనీ సభ్యులు మరియు బజరంగ్ దళ్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ తాజా మాజీ గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో 48 మంది ముగ్గుల పోటీలో పాల్గొనగా ప్రతిభ కనబరిచిన మొదటి దృతీయ తృతీయ గెలిచినవారికి బహుమతులను అందించారు. వీరితోపాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, ఎంతో ఘనంగా నిర్వహించిన గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ్స్ కాలనీ కమిటీసభ్యులు శ్యాంసుందర్, రాజేశ్వర్, తులసి, ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, ఏశాల గంగాధర్, బర్ల పద్మ, నాగన్న, చంద్ర కిరణ్, మారుతి, గంగాధర్, పాండు, గంగాధర్ పటేల్, రేణుక, సునీత, సావిత్రి, లక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారు.





### పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు

# వెంటనే చెల్లించాలి..

**కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి..**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్..**

జమ్మికుంట, జనవరి 12 (జనం సాక్షి):
గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, వారికి కనీసం 26 వేల రూపాయల వేతనం నిర్ణయించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పెరుగు అశోక అధ్యక్షతన గ్రామపంచాయతీ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పండుగ పూట కూడా గ్రామపంచాయతీలో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని, మండల అధికారులకు కార్మికులతో పనులు చేయించుకునే దానిమీద ఉన్న శ్రద్ధ వేతనాలు చెల్లించడంలో మాత్రం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఒక పక్క పంచాయతి రాజ్ శాఖలో వందల కోట్ల నిధులు మూలుగుతున్నప్పటికీ కొన్ని గ్రామపంచాయతీలో రెండు నెలల నుండి ఆరు నెలల వరకు జీతాలు పెండింగ్ పెడుతున్నారని సంక్రాంతి పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం జనవరి ఒకటో తేదీనే పంచాయతీ కార్మికులకు నేరుగా జీతాలు అకౌంట్లో పడతాయని చెప్పి ఆచరణలో మాత్రం అమలు కావడంలేదని అన్నారు. పంచాయతీ కార్మికులకు పర్మనెంట్ చేసేంతవరకు, కనీస వేతన 26,000 ఇచ్చే అంతవరకు, మల్టీ పర్పస్ జీవోను రద్దుచేసి కేటగిర్ల వారిగా పనులు అమలు చేయాలని అలాగే ప్రమాదవశాస్తూ మరణించిన కార్మికుల కుటుంబానికి పది లక్షలు అందించాలని, తదితర డిమాండ్లు పరిష్కారం చేసేంతవరకు, దశలవారీగా ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మ్యాకమల్ల రాము, కుమార్, సారయ్య, కే.ఆదిరెడ్డి, సంపత్, భద్రయ్య, రమేష్, రవి, సతీష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



ముస్తాబాద్ జనవరి 12( జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మనుమరాలు ప్రియాంక గాంధీ దేశానికి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆ దేవుని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# వరి నాట్లు వేస్తున్న బీహార్, వెస్ట్ బెంగాల్ కూలీలు

మేడిపల్లి , జనవరి 12 ,( జనం సాక్షి )
జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండల లోని కొండాపూర్, పోరుమళ్ళ, కాచారం, తదితర గ్రామాలలో వరి నాట్లు వేయడానికి కూలీల కొరత మూలంగా బీహార్ రాష్ట్రంలోని ముజాఫర్పూర్ జిల్లా వాసులు, పశ్చిమబెంగాల్ రాష్ట్రా%శీ% సౌత్ 24 ఫర్గనాస్ జిల్లా వాసులు కూలీలు ఎకరానికి ఐదుగురు చొప్పున 4500 రూపాయలు గాను పంట పొలాల్లో వరి నాట్లు వేయడం ద్వారా కూలీల కొరత లేకుండా పోయిందని వి .రవీందర్, మాదం మహేష్ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వరి నాట్లు వేయడం జరుగుతుందని తెలిపారుక్రీడలు సేవాభావాన్ని పెంచుతాయి

**సంక్రాంతి క్రికెట్ టోర్నీ పారంభోత్సవం లో**

**యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న**



ఇబ్రహీంపట్నం ,జనవరి 12,(జనం సాక్షి)
క్రీడలు స్నేహభావాన్ని పెంచుతాయని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న అన్నారు. ఆదివారం మండలంలోని వేములకుర్తి గ్రామంలో సంక్రాంతి సంబరాలు భాగంగా క్రికెట్ టోర్నీ ఏర్పాటు చేసి స్థానిక నాయకులు,టోర్నీ నిర్వహకులు ఫ్రెండ్ యుత్ సభ్యుల తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా టోర్నీ లో పాల్గొన్న 7 జట్ల క్రికెటర్లను పరిచయం చేసుకున్న అనంతరం చైర్మన్ రాజన్న మాట్లాడుతు యువత మానసిక ఉల్లాసం స్నేహభావం పెంపొందేందుకు క్రీడలు దోహదపడతాయని సంక్రాంతి సంబరాల్లో భాగంగా అన్ని వర్గాలను ఏకం చేసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు జరుపుకోవడం ఆనందమని వ్యాఖ్యానించారు. కాగ రెండు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఈ కార్యక్రమంలో సహకార సంఘ ఉపాధ్యక్షులు ఆరె గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపల్లి గంగారెడ్డి,నాయకులు సున్నం సత్యం, పెంట లింబాద్రి, దేశెట్టి రాజారెడ్డి, నాంపల్లి వెంకటాద్రి, గుమ్మల్ల రమేష్,బుర్రి ముత్యం,గుమ్మల నరేష్, అరె రమేష్, గుమ్మల సురేష్ కార్యక్రమ నిర్వాహకులు ఆరె నరేందర్, బర్మా నాగేష్ ,కల్లెడ నరేందర్ ,అన్నారం శ్రీకాంత్, పట్నం నవీన్, అన్నార రాకేశ్ ,విధ్యుత్ శాఖ అదికారి కోలిపాక రాజు,హరిష్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా ఆసుపత్రిలో రక్తదానం

బోధన్, జనవరి 12 ( జనంసాక్షి ) :
శ్రీ జగద్గురువు నరేంద్రాచార్య మహారాజ్ సంస్థాన తరపున ఆదివారం బోధన్ పట్టణం జిల్లా కేంద్ర ఏరియా ఆసుపత్రిలో రక్తదాన మహా యజ్ఞం పేరుతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సాయినాథ్ కత్తర్, మాజీ అధ్యక్షులు జయరాం పటేల్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ దయానంద్ గోశాల ప్రధాన్, చిదుర ప్రదీప్ గుప్తాను జగద్గురు చిత్రపటానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం మనము జీవితంలో ఐదు నిమిషాల మాత్రమే కేటాయిస్తాము కానీ ఆ రక్తము ఒక కుటుంబాన్ని ఒక వ్యక్తిని కాపాడుతుందని ఆయన అన్నారు. రక్తదానం చేయడంతో రక్తాన్ని ఉత్పత్తి చేసే కణాలు ప్రేరేపించబడతాయని రెండు రోజుల్లో స్వచ్ఛమైన రక్తము పూర్తిగా తయారవుతుందని రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గురు సంస్థానానికి చెందిన సుష్మిత, మనోజ్, సురేష్, సాయి కిరణ్, రూరల్ సీఐ విజయ్ బాబు ఏఎస్ఐ గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## లో వోల్టేజ్ పరిష్కరించాలి..

**రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి..**

**కిసాన్ మోచ మండల అధ్యక్షుడు కోడెరమేష్..**

గంభీరావుపేట జనవరి 12 (జనం సాక్షి):
తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నామని ప్రభుత్వం చెప్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో, 3%నూ%ల నుండి 5 %నూ% లకు అప్డేట్ చేస్తున్నామంటూ సెస్ అధికారులు రైతుల నుంచి 2460 రూపాయల రుసుమును వసూలు చేయడం, రైతులను దోపిడి చేయడమే అని కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే సిరిసిల్ల సెస్ కు ప్రభుత్వ ఉత్తర్వులు వర్తించవా? ప్రతి సంవత్సరము డిసెంబర్ మే నెలలో విద్యుత్తు బిల్లులు రైతుల నుంచి ఎందుకు వసూలు చేస్తున్నారు? జిల్లాలో ఉచిత విద్యుత్తును ఎందుకు అమలుపరచడం లేదు? సెస్ అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి 3%నూ% నుండి 5%నూ% మార్చడానికి రైతుల అభిప్రాయాలు తీసుకున్నారా? మీ సొంత నిర్ణయాలను రైతులపై రుద్ది రైతులపై ఆర్థిక భారాన్ని మోపడం సరి కాదన్నారు. రైతులు కొత్త సాంక్షన్ కొరకు అప్లై చేసుకుంటే ఒక్కో ట్రాన్స్ఫారానికి కెపాసిటీకి మించి భారాన్ని మోపుతూ సెస్ ను భారీ నష్టాలకు సెస్ సిబ్బంది గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్తు ను తక్షణమే అమలు చేయాలని చెయ్యని యెడల రైతుల పక్షాన బిజెపి కిసాన్ మోర్చా మండల శాఖ రైతులతో సెస్ ఆఫీస్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎల్లెందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు విగ్నేష్ గౌడ్ అరవింద్ బట్టు ప్రవీణ్ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మహిళలు అందరికీ ఆదర్శం..

**- ఖనిలో మహిళా మణులకు ముగ్గుల పోటీలు..**



గోదావరిఖని, జనం సాక్షి:
రామగుండం నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ 2వేల రూపాయలు, ద్వితీయ 1500, తృతీయ బహుమతి వెయ్యి రూపాయలు అందజేశారు. అలాగే పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు. మహిళలు వేసిన రంగవల్లులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి రామగుండం వోపా అధ్యక్షులు నాగుల మల్యాల రాజమౌళి చార్యులు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి పానుగంటి స్వామితో పాటు ముఖ్య అతిథులు ఆలయ చైర్మన్ మామిడిపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కజాంపురం ప్రభాకర్ చారి, సలహాదారులు ఉపేందర్ హాజరై బహుమతులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వోపా కోశాధికారి పానుగంటి మారుతి, ఉపాధ్యక్షులు కత్రోజు మోహన్, నాయకులు బసవత్తుల రామయ్య, ఉట్నూరి రాజయ్య, మడుపు రవీంద్ర చారి, మంచోజు స్రవంతి, పూసాల సదానంద చారి, బసవపత్రి వెంకటేశ్వర్లు, మంచోజు బ్రహ్మాచారి, న్యాయ నిర్ణీతలుగా మంచోజు స్రవంతి, కాసుల జగదీశ్వరి, కొత్తడ్ల శైలజ, పాంచాల శారద వ్యవహరించగా సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 27యేళ్లతరువాత ఒకే వేదికపై కలయిక

సైదాపూర్ జనవరి 12 (జనం సాక్షి)
ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర చాలా కీలకం, ఆటపాటలు, చిలిపి చేష్టలు, కష్టం, సుఖం ఇలా ఏదైనా కానీ మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేది ఒక స్నేహం మాత్రమే.ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు 40మంది విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.



రెండున్నర దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు, ఎక్కడెక్కడో స్థిర పడిన కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరి నిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గురువులను శాలువాలు, మెమొంట్ లతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గురువులు విడపు శ్రీనివాస్, వేణుగోపాల్ , రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, రవిందర్, సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి,పూర్వ విద్యార్థులు మొలుగూరి తిరుపతి, దొరికేన కిషన్, నారగోని స్వామి, వర్నే చోక్కరావు, రమాదేవి, మల్లేశ్వరి, స్వరూప, కవిత, సరిత, పద్మ, గట్టయ్య, రమేష్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు..

కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య..
జమ్మికుంట ,జనవరి 12) జనం సాక్షి): జమ్మికుంట పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వై నాడు పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఆదివారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రజలకు కేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టి వారి నానమ్మ లాగా దేశానికి సేవ చేయాలని అలాగే వారు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుళ్లను కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్, ఎర్రం సతీష్ రెడ్డి, మొహమ్మద్ సజ్జు, ఐత రమేష్, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్, తోట స్వప్న, పిడుగు భాగ్య, పొనగంటి విష్ణువర్ధన్, గుల్లి జపాన్య, పనికిల శ్రీకాంత్, కొలుగూరి శ్రీనివాస్, పొన గంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కంటి ఆపరేషన్ జరిగిన వారిని పరిశీలించిన వైద్యులు

హుజూరాబాద్, జనవరి 12 (జనం సాక్షి)
ఇటీవల జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్లోని పలు గ్రామాలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్న వ్యక్తులను ఆదివారం శంకర కంటి ఆసుపత్రి వైద్యులు గ్రామాలు తిరిగి ఆపరేషన్ చేయించుకున్న వారిని పరిశీలించారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్ కాట్రపల్లి పెద్ద పాపయ్యపల్లి కందుగుల రంగాపూర్ గ్రామాలతో పాటు మెట్టుపల్లి ఎరుకల గూడెం గ్రామాలలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 400 మంది ఇండ్లకు వెళ్లి ఆపరేషన్ చేయించుకున్న తర్వాత వారి పరిస్థితుల గురించి పరీక్షించారు. ఆపరేషన్ చేయించుకున్న తర్వాత చూపు ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని హైదరాబాదు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత ఇమ్మడి దయాకర్ తదితరులు ఉన్నారు,

## ఘనంగా వివేకనంద 163వ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 12, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో వివేకనంద యూత్ ఆధ్వర్యంలో ఆదివారం వివేకనందుని 163వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకనందుని విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అప్పటి నుంచి నేటి వరకు వివేకనంద యూత్ గ్రామంలో అనేక సంఘసేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్యక్షుడు చేపూరి నాగరాజు తెలిపారు. ఈ జయంతి కార్యక్రమంలో తిమ్మాపూర్ సొసైటి వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి శర్మ, పాశం దేవారెడ్డి, పిట్ల శ్రీశైలం, యూత్ సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా హజరత్ మీరా శే ఖాద్రి హలై దర్గా ఉర్సు ఉత్సవాలు..

గంభీరావుపేట జనవరి 12 (జనం సాక్షి):
గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ గ్రామంలో దర్గా , ఆదివారం రోజు ప్రత్యేక పూజలు, ఘనంగా నిర్వహించారు. దర్గా పూజారి అబ్దుల్ రహీం తెలియజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అమిద్ దర్శించుకుని వారు వివిధ జిల్లాల కరీంనగర్ కామారెడ్డి నిజాంబాద్ హైదరాబాద్ మెదక్ సిద్దిపేట పరిసర ప్రాంతాల నుండి మండలాల నుండి భక్తులు పాల్గొన్నారు. దాతల, సహకారంతోనిర్వాహకులు పూజారి అబ్దుల్ రహీం అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కదాతలకు ఆ దేవుని కృప ఎల్లప్పుడూ ఉండాలని పూజారి అబ్దుల్ రహీం ప్రార్థించారు.

## స్వామి వివేకానంద ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - పంజాల తిరుపతి గౌడ్



హుజురాబాద్, జనవరి 12 (జనంసాక్షి )
హుజురాబాద్ లో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ డివిజనల్ అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించు కొని హుజురాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఉన్న స్వామి వివేకా నంద విగ్రహానికి పూలను మాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాల గురించి వివరించారు. స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడుచుకొని దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని తిరుపతి గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంజాల తిరుపతి గౌడ్ బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడి తో పాటు ఆర్ఎంపీ మండల అధ్యక్షుడు తోటి ఆర్.ఎం.పి మిత్రులు శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాస్, మహమ్మద్ గని, తిరుపతి, నాగరాజు, బాలయ్య, తిరుపతి, చందర్ రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ను కలిసిన వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



వినవంక జనవరి 12 (జనం సాక్షి)
వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి. మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్ కు మర్యాద పూర్వకంగా ఆదివారం వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.వారికి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కు కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను నాయకులను గుర్తించి రాబోయే రోజులలో వివిధ నామినేటెడ్ పదవులు పార్టీ పదవులలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం కల్పించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను గుర్తించి సర్పంచులుగా,ఎంపీటీసీ లుగా,జడ్పీటీసీ లుగా,అవకాశం కల్పించాలని వారి కోరారు.వీణవంక మండలాల్లోని పలు సమస్యల పై రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు వినతి పత్రం అందించడం జరిగింది.రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ వెంటనే వారు స్పందించి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు ఫోన్ చేసి మండల సమస్యలను సత్వరమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల సమస్యలపై కలిసినవారు వీణవంక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కాటిపల్లి అజయ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్,మందల అనిల్ రెడ్డి,మడ్డి కిషోర్,అలుగువెల్లి మోహన్ రెడ్డి,ఎల్బాక సదయ్య,అడిగోప్పల వెంకన్న,గుంటి రవీందర్,గూటం సమ్మిరెడ్డి,వీరారెడ్డి,భోగం చిరంజీవి,సాయిరెడ్డి,కుమర్ రెడ్డి,భోగం రాజు,వంగ అనిల్,తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.